# CALL FOR AN URGENT JUSTICE MECHANISM
## for Repatriated Migrant Workers

## స్వదేశానికి వాపస్ వచ్చిన వలసకార్మికులకు అత్యవసర న్యాయవ్యవస్థ కోసం పిలుపు

కోవిడ్-19 మహమ్మారి గమ్యస్థాన దేశాలలో లక్షలాది వలసకార్మికులను తీవ్రంగా ప్రభావితం చేసింది. యాజమాన్యాల ఒత్తిడితో వీరిలో చాలామంది ఉద్యోగం కోల్పోవడం, వేతనాలు చెల్లించకపోవడం, వేతనం చెల్లించని సెలవు (అన్ పేడ్ లీవ్) పై వెళ్లడం, వేతనాలు తగ్గించడం జరిగింది. వీరు అతి సాధారణ జీవన పరిస్థితులకు పరిమితం చేయబడ్డారు. తక్కువ పని, అసలే పనిలేకపోవడం లాంటి పరిస్థితిలో ఉన్నారు. చాలామంది వలసకార్మికులు ఈ పరిస్థితులలో 'వాపస్ వచ్చే హక్కు' ను ఉపయోగించుకునే సందిగ్ధతలో ఉన్నారు. మరికొందరు సేవలు, మద్దతు లభించకుండా నగరాలలో, సరిహద్దు ప్రాంతాలలో 'క్వారంటైన్' లలో చిక్కుకుపోయి ప్రమాదకర పరిస్థితులలో నివసిస్తున్నారు.

ప్రవాసి కార్మికుల దుస్థితి గురించి ఆలోచించకుండా, వాపస్ వెళ్లడం అనివార్యం అనేలాగా వ్యవహరిస్తూ గమ్యస్థాన మరియు మూలస్థాన(కార్మికులను స్వీకరించే మరియు కార్మికులను పంపే) దేశాలు కార్మికులను స్వదేశానికి వాపస్ పంపే ప్రక్రియలను ప్రారంభించాయి. ఖాళీ చేతులతో వాపస్ వచ్చినప్పటికీ రిక్రూట్మెంట్ ఖర్చుల కోసం చేసిన పాత అప్పులు తీర్చలేక లక్షలాది మంది రుణబానిసత్వ పరిస్థితులకు తిరిగి నెట్టివేయబడుతారు.

పై పరిస్థితులలో, స్వదేశానికి తిరిగిరావడం అదనపు సవాళ్లను కలిగిస్తుంది. సరైన నియంత్రణలు లేనందువలన, కార్మికులను సామూహికంగా స్వదేశాలకు తిరిగిపంపే కార్యక్రమాలను యజమానులు తమకు అనుకూలంగా ఉపయోగించుకొనే అవకాశమున్నది. ఇదే అదనుగా యాజమాన్యాలు కార్మికులను ఉద్యోగాల నుండి తొలగించడం, వారికి ఇవ్వాల్సిన పరిహారం, వేతనాలు, ప్రయోజనాలు చెల్లించకపోవడం జరుగవచ్చు.

స్వదేశాలకు వాపస్ పంపుతున్న వలసకార్మికుల మానవహక్కులు, కార్మికహక్కులను కాపాడటానికి, నెరవేర్చడానికి కంపెనీ యాజమాన్యాలు తగిన శ్రద్ధ వహిస్తున్నారా అని నిర్ధారించుకోవాలి. కార్మికులను వలసకు పంపే దేశాల, స్వీకరించే దేశాల (మైగ్రేషన్ కారిడార్ దేశాలు) ప్రభుత్వాలు కార్మికులకు రావలసిన వేతనాలు, పనిప్రదేశంలోని ఫిర్యాదులను వినకుండా, పట్టించుకోకుండా లక్షలాది మంది కార్మికులు తిరిగివచ్చే విధానాలను పర్యవేక్షించడం, న్యాయం చేయడం సంక్లిష్టముగా మారింది.

ఇది వారి కార్మికహక్కులను పూర్తిగా ఉల్లంఘించడం. తగిన మర్యాదకరమైన వేతనం / ఆదాయంతో ఆ పనికి పరిహారం ఇవ్వాలి. 'వేతన దొంగతనం' లక్షలాది డాలర్ల మేర కార్మికులకు నష్టం కలుగజేస్తుంది. సాధారణ స్థితికి చేరుకోవడానికి ప్రభుత్వాలు, బ్యాంకులు సహాయ కేంద్రం (హెల్ప్ లైన్) ను ఏర్పాటు చేసినప్పటికీ వ్యాపార సంస్థలు, యాజామామాన్యాలు జవాబుదారీతనం నుండి మినహాయించబడి ప్రయోజనం పొందుతున్నాయి.



లాక్డౌన్ సమయంలో న్యాయస్థానాలు, ఇతర కార్మిక వివాద యంత్రాంగాలు కూడా మూసివేయబడినప్పటికీ, సరైన పరిష్కార విధానం లేకుండా గమ్యస్థాన దేశాలు మరియు మూలస్థాన దేశాలు స్వదేశానికి వాపస్పంపే ప్రక్రియలను ఆదరాబాదరాగా చేపట్టాయి. అందువల్ల, పేరుకుపోయిన ఉల్లంఘన సమస్యలు ప్రస్తుతమున్న వివాద పరిష్కార యంత్రాంగాలు పట్టించుకోకపోవడం లేదా అధికభారం పడటం జరుగుతున్నది.

*ఈ విషయంలో, మైగ్రెంట్ ఫోరం ఇన్ ఏసియా (MFA), లాయర్స్ బియాండ్ బార్డర్స్ (LBB) నెట్వర్క్, క్రాస్ రీజినల్ సెంటర్ ఫర్ మైగ్రెంట్స్ అండ్ రెఫ్యూజీస్ (CCRM), సౌత్ ఏసియా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (SARTUC), సాలిడారిటీ సెంటర్ (SC) అనే సంస్థలు ఈ కింది లక్ష్యాలతో పరివర్తన న్యాయవ్యవస్థను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని మూలస్థాన దేశాలకు మరియు గమ్యస్థాన దేశాలకు పిలుపునిచ్చాయి.*

1. మహమ్మారి ఫలితంగా ఉద్యోగాలు కోల్పోయి స్వదేశానికి తిరిగివచ్చిన కార్మికుల మనోవేదనలు, వాదనలు, కార్మిక వివాదాలను పరివర్తన న్యాయవ్యవస్థ పరిష్కరిస్తుంది. యంత్రాంగాన్ని వేగవంతం, అందుబాటులో, సరసమైన, సమర్థవంతమైదిగా చేయాల్సిన అవసరం ఉన్నది.

2. స్వదేశానికి వాపస్ వచ్చిన కార్మికులందరూ చట్టబద్ధమైన పరిహారం పొందడం కోసం 'న్యాయం పొందే సౌలభ్యం' (యాక్సెస్ టు జస్టిస్) కల్పించడానికి హామీ ఇవ్వడానికి ప్రాధాన్యతనివ్వాలి.

3. కార్మిక వివాదాలకు సంబంధించిన విషయాలలో ఆలస్యం లేకుండా కేసులు వీలైనంత త్వరగా పరిష్కరించబడాలి. వలసదారులు వాపస్ వచ్చిన తర్వాత తమ కేసులను కొనసాగించడానికి భద్రతా విధానాలు ఉండాలి. న్యాయ సలహా పొందే సౌలభ్యం, మద్దతు, 'పవర్ ఆఫ్ అటార్నీ' విధానాలు సులభతరం చేయడం మరియు వ్యక్తి సాక్ష్యం, ట్రిబ్యునల్ / ఫిర్యాదువ్యవస్థ ముందు హాజరు కావడం వంటి అవసరాలను తగ్గించడం చాలా ముఖ్యమైనది.

4. యజమాన్యాలు మరియు వ్యాపార సంస్థలు పేరోల్ (జీతాలు తీసుకొను ఉద్యోగుల జాబితా), ఉద్యోగుల రికార్డులను కలిగివుండేలా ప్రభుత్వాలు చూడాలి. పని గంటలతో సహా అన్ని ఉపాధి రికార్డుల ప్రతులను కార్మికులు తమతో తీసుకెళ్లడానికి అనుమతించాలి.



అనుకోని కోవిడ్-19 మహమ్మారి కారణంగా స్వదేశానికి తిరిగివచ్చిన వలసకార్మికుల విషయంలో మనం ‘బిల్డ్ బ్యాక్ బెటర్’ (తిరిగి బాగా నిర్మాణం) చేయాలంటే, వలస కారిడార్లలో సంవత్సరాలుగా కొనసాగుతున్న 'వేతన దొంగతనం' (వేజ్ తెఫ్ట్) సమస్యపై చూసి చూడనట్టు ఉండలేము.

కరోనా మహమ్మారికి ముందు నెలలు, సంవత్సరాలుగా బకాయి ఉన్న వేతనాలను ఎగవేయడానికి యాజమాన్యాలు 'వేతన దొంగతనానికి' పాల్పడుతున్న పరిస్థితికి కార్మికులు రాజీ పడాల్సి వస్తున్నది. కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోయి అధ్వాన్న పరిస్థిలో, భయంతో జీవిస్తూ ఇది తమ విధిరాత అని అంగీకరిస్తున్నారు. తమ వీసా, నివాస హోదాను సరిగా నమోదు చేయక ఎలాంటి పత్రాలులేని స్థితి (అన్ డాక్యుమెంటెడ్) లోకి నెట్టివేస్తారనే  భయంతో ఫిర్యాదు చేయకుండా ఉంటున్నారు.

'వేతన దొంగతనం' కారణంగా వలసకార్మికులు తాము పంపే రెమిటెన్సు (సొమ్ము) లో ప్రతి సంవత్సరం లక్షలాది  డాలర్లు నష్టపోతున్నారు. కార్మికులను పంపేందుకు 'మూలస్థాన' దేశాలు కొత్త మార్కెట్లను అన్వేషిస్తూనే ఉన్నప్పటికీ, కార్మికులను స్వీకరించే 'గమ్యస్థాన' దేశాలు చౌకగా, దోపిడీకి గురయ్యే వలసకార్మికుల కోసం చూస్తున్నాయి.

కోవిడ్-19 మహమ్మారి సమయంలో ప్రభుత్వాల నుండి తగిన శ్రద్ధ లేకుండా వలసకార్మికులను స్వదేశానికి రప్పించడం జరుగుతున్నది. వారు ఎదుర్కొంటున్న అన్యాయాలను పట్టించుకోవడం లేదు. దీనివలన వలసదారులపై హింసకు పాల్పడే యజమానులను, నేరస్థులను బహిష్కరించడానికి మరియు చట్టబద్ధమైన పరిహారాలు, పిర్యాదుల  యొక్క అన్ని రికార్డులను తుడిచిపెట్టడానికి మాత్రమే ఉపయోగపడుతుంది.

ఒక్క వలసకార్మికుడు కూడా రాబోయే తరాల మంచి భవిష్యత్తుకు మూలం అవుతాడు. స్వదేశానికి వాపస్ వచ్చిన మరియు రాబోయే లక్షలాది మంది వారి కుటుంబాల అభివృద్ధి పథాన్ని ప్రభావితం చేస్తారు. కోవిడ్-19 మహమ్మారి కాలం నడుస్తున్నందున వలసదారుడి ప్రయాణ పట్టుదల, కల అణిచివేయబడద్దు.

ఈ సమయంలో పరిష్కరించకపోతే, వలస నుండి అభివృద్ధికి అనుసంధానించే నమూనాలను ఎప్పటికీ విడదీసే ప్రమాదమున్నది. వలసకార్మికుల జీవితాల కథలు రాబోయే సంవత్సరాల్లో ఈ సామూహిక అన్యాయానికి సాక్ష్యమిస్తాయి.

MIGRANT FORUM in ASIA

CCRM CROSS-REGIONAL CENTER FOR REFUGEES AND MIGRANTS the arab euro med network

LAWYERS BEYOND BORDERS

SOLIDARITY CENTER AFL-CIO

SARTUC

ASETUC ASEAN SERVICES EMPLOYEES TRADE UNION COUNCIL

## ENDORSED BY:

All Nepal Peasants' Federation (ANPF)
ASEAN Parliamentarians for Human Rights (APHR)
Asian Peoples' Movement on Debt and Development (APMDD)
Building and Wood Workers International (BWI) Asia Pacific
Business & Human Rights Resource Centre
Civil Society Action Committee (AC)
Civil Society Women Organization (CSWO)
Campaign for Good Governance-SUPRO
DIGNIDAD Coalition
Environics Trust
Equidem
Equidem Nepal
Fishworkers Forum
Focus on the Global South
Freedom from Debt Coalition
Growthwatch India
HIMALAYA Nithi Abhiyan
Human Rights Watch
Indian Social Action Forum
International Trade Union Confederation (ITUC)
Migrant-Rights.Org
Mines Minerals and People
National Network for Safe Migration (NNSM)
Pacific Islands Association of Non-Government Organisations (PIANGO)
Pakistan Kissan Rabita Committee (PKRC)
Public Services International (PSI)
Sanlakas Philippines
UNI Asia and Pacific (UNI APRO)
Woman Health Philippines